క్లుప్తంగా

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ

బైరెడ్డిపల్లె: మండలంలోని కమ్మనపల్లె గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ సాయిలీల తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎమ్మార్సీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. 5వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 20న జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, ప్రిన్సిపల్ శోభ పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

శాంతిపురం: ఉపాధి హామీ పథకం ద్వారా 2021–23 మధ్య మండలంలో జరిగిన పనుల సామాజిక తనిఖీ సాగుతోంది. ఇప్పటికే పనుల రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించిన తనిఖీ బృందం బుధవారం నుంచి క్షేత్ర స్థాయిలో పనుల పరిశీలన చేపట్టింది. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఉపాధి హామీ ద్వారా గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌లు, పాల సేకరణ కేంద్రాల నిర్మాణంతో సహా మండలంలో దాదాపు 2,100 పనులకు రూ 20.94 కోట్లు వ్యయం చేశారు. ఆయా పనుల తనిఖీ తర్వాత మండల కేంద్రంలో బహిరంగ వేదిక ద్వారా వివరాల వెల్లడికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

లక్ష్యాన్ని అధిగమించిన పలమనేరు మైనింగ్‌శాఖ

పలమనేరు: గ్రానైట్ పన్నుల వసూళ్లలో పలమనేరు మైనింగ్‌శాఖ నిర్దేశించిన లక్ష్యానికంటే అధికంగా సాధించినట్లు స్థానిక మైనింగ్ ఏడీ వేణుగోపాల్ బుధవారం తెలిపారు. 2021–22 ఏడాదికి సంబంధించి స్థానిక మైనింగ్ ఏరియా పరిధిలో మేజర్ మినరల్స్, మైనర్ మినరల్స్‌కు గ్రానైట్, రోడ్‌మెటల్, జరిమానాలు, డిపాజిట్లు, తాత్కాలిక పర్మిట్లు, సీజ్‌లు తదితరాలకు ప్రభుత్వ లక్ష్యం రూ.5.97 కోట్లుగా ఉందన్నారు. అయితే తమశాఖ రూ.7.87 కోట్లను వసూలు చేసి 131 శాతం సాధించిందని తెలిపారు. ఇందుకు కృషిచేసిన అధికారులు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇక 2022–23 ఏడాదికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యం రూ.9.05 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.6.82కోట్లను సాధించినట్లు పేర్కొన్నారు.

బైపాస్‌రోడ్డులో ఆకతాయిల ఆగడాలు

పుంగనూరు: పట్టణంలోని కోర్టు వద్దనున్న మినీ బైపాస్‌రోడ్డులో ఆకతాయిల ఆగడాలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు సాయంత్రం నుంచి రాత్రి వరకు యువకులు ద్విచక్రవాహనాల ముందుభాగాలను పైకిలేపుతూ భయంకరమైన హారన్లను మోగిస్తూ అతివేగంగా వెళ్లడంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పోలీసులు ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు. అలాగే బైపాస్‌రోడ్డులో తేజ ఆస్పత్రి వద్ద, ఫారెస్ట్ కార్యాలయం, జేఎండీ కల్యాణ మండపం మలుపులో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



ఆస్పత్రిలోచికిత్స పొందుతున్న పవిత్ర

రామకుప్పం: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు గాయపడిన సంఘటన రామకుప్పంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. 89 పెద్దూరుకు చెందిన పవిత్ర తన సమీప బంధువైన మురుగేష్‌తో కలిసి బైక్‌పై రామకుప్పం వస్తున్నారు. ఎదురుగా మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న హరీష్ ఢీకొన్నారు. దీంతో పవిత్ర, మురుగేష్, హరీష్‌కు గాయాలయ్యాయి. వీరందరూ రామకుప్పం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

కొత్తపనులకు అంచనాలు సిద్ధం చేయండి



సిబ్బందికి సూచనలిస్తున్న డ్వామా ఏపీడీ

చౌడేపల్లె: సమాజానికి, రైతులకు అవసరమైన పనులను గుర్తించి అంచనాలు సిద్ధం చేయాలని డ్వామా ఏపీడీ వరప్రసాద్ అన్నారు. బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమయ్యారు. కూలీల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు జరిగేలా చూడాలన్నారు. 2023–2024 సంవత్సరానికి లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా అవసరమైన కొత్త పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సాంకేతిక సహాయకులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయం త్వరగా పనులకు వెళ్లి ఎండ సమయంలో విశ్రాంతి తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో ఏపీఓ శ్రీనివాస్ యాదవ్, జేఈ ధనుంజయుడు, టీఏలు అమరనాథ్, సయ్యద్‌భాషా పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్తు

- ప్రజల నుంచి విశేష స్పందన
- ప్రభుత్వ పాలనపై సంతృప్తి

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఆయా సచివాలయాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి ప్రజా మద్దతు కోరారు. ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు మురళీకృష్ణ, శాంతి రమేష్, సచివాలయాల కన్వీనర్లు ఎస్డీ మహ్మద్ షరీఫ్, గోపాలక్రిష్ణారెడ్డి, సర్పంచ్ విజయ్, మనోజ్ పాల్గొన్నారు.

పుంగనూరు: మున్సిపాలిటిలో చైర్మన్ అలీమ్‌బాషా, రాయలసీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అమ్ము ఆధ్వర్యంలో 31 వార్డులో కౌన్సిలర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లారు. కరపత్రాలు పంపిణీ చేసి ప్రజల అనుమతితో స్టిక్కర్లు అంటించారు. అలాగే మండలంలోని మంగళం, కంగానెల్లూరు, గుడిసెబండ, బండ్లపల్లెలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, సచివాలయ కన్వీనర్లు కొత్తపల్లె చెంగారెడ్డి, వరదారెడ్డి పాల్గొన్నారు.

సదుం: సదుం–1, 2, చెరుకువారిపల్లె, బూరగమంద, నడిగడ్డ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై వివరాలు సేకరించారు. వారి ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు.

సోమల: కందూరు పంచాయతీలో ఎంపీపీ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ మసూద్, సచివాలయ కన్వీనర్లు పగడాల శివ, అక్తరున్నిషా, నాగేంద్ర, రాజారెడ్డి, గాలి సురేష్, కోలా హరి, ఆదం పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): దేవళంపేట పంచాయతీలో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో హేమసుందరరెడ్డి, నరశింహులు, కుమారస్వామి నాయుడు, కోదండయ్య, తదితరులు పాల్గొన్నారు.



పులిచెర్ల: దేవళంపేటలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

శాంతిపురం: మండలంలోని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయలు సేకరించారు. నాయనపల్లిలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, శివరామపురంలో రెస్కో వైస్ చైర్మన్ కె. కోదండరెడ్డి, కడపల్లిలో పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి పాల్గొన్నారు.

కుప్పంరూరల్: గుడ్లనాయనపల్లె పంచాయతీ ఊరునాయునిపల్లె గ్రామంలో పార్టీ నాయకులు గిరిప్రసాద్, కదిరివేలు, గణపతి, గోవిందు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేశారు.



పలమనేరులో కరపత్రాలు అందజేస్తున్న గృహసారథులు, నాయకులు



సోమలలో ఎంపీపీ ఈశ్వరయ్య



పుంగనూరులో వక్ఫ్‌బోర్డు చైర్మన్ అమ్ము



కుప్పం: ఊరునాయునిపల్లిలో..



సదుం: బూరగమందలో ఎంపీటీసీ మల్లికార్జున

వైభవంగా ముగిసిన గంగమ్మజాతర

చౌడేపల్లె: మండల కేంద్రంలో నడివీధి గంగమ్మ జాతర బుధవారంతో వైభవంగా ముగిసింది. వర్షాలు బాగా కురవాలని, పంటలు పండి సుఖసంతోషాలతో ఉండాలంటూ భక్తులు పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి గంగమ్మకు మడివిలిరాజుతో కల్యాణోత్సవం నిర్వహించారు. బుధవారం తెల్లవారుజాము వరకు మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగింపు చేపట్టారు. నడివీధిలో అమ్మవారిని నెలకొల్పి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆనవాయితీ ప్రకారం గాజుల బాలసిద్ధప్ప కుటుంబీకులు రాధాకృష్ణ, శిరీష దంపతులు అమ్మవారికి గజమాలను అందజేశారు. భక్తులు స్త్రీ వేషాలు ధరించి పండిదీపాలు



ప్రత్యేక అలంకరణలో గంగమ్మ

సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం రాత్రి అమ్మవారిని నిమజ్జనం చేశారు.

నాడు–నేడు పనులు నిలుపుదలపై నిరసన

శాంతిపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల స్థలంపై ప్రైవేటు వ్యక్తి వివాదం కారణంగా నాడు–నేడు పనులు ఆగిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు నిరసనకు దిగారు. బుధవారం పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో మండల సచివాలయం ఎదుట బైటాయించారు. ప్రమాదకరంగా ఉన్న పాత భవనాలను నాడు–నేడు పథకం ద్వారా ఆధునీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినా స్థల వివాదంతో పనులు ఆపేశారని చెప్పారు. భవన మరమ్మతులకు అవసరమైన సామగ్రిని ఇప్పటికే పాఠశాల వద్దకు తరలించినా పనులు చేయలేకపోతు



సచివాలయం వద్ద బైటాయించిన తల్లిదండ్రులు

న్నామని తల్లిదండ్రుల కమిటీ సభ్యులు వాపోయారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎంపీడీఓ హేమమాలిని, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఎంఈఓ చంద్రశేఖర్‌లకు వినతి పత్రాలను అందించారు.

రేపు ఆర్‌ఎస్‌ఎస్ ర్యాలీ

పుంగనూరు: పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎస్ ఖండ వ్యవస్థాపకుడు వినాయక్‌ఖండ తెలిపారు. బైపాస్‌రోడ్డులోని జేఎండీ కల్యాణ మండపం నుంచి బసవరాజ బాలుర జూనియర్ కళాశాల వరకు సమారోప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హిందూబంధువులు, సంఘ ప్యాంట్, తెల్లచొక్కా, పట్టా, టోపి, పదవేష్ తీసుకుని హాజరుకావాలని కోరారు. వివరాలకు సెల్ 8886808323 , 96766 95131 లను సంప్రదించాలన్నారు. సమావేశానికి ప్రధానవక్తగా విజయాదిత్యా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ముల్లంగి రవీంద్రనాథ్, జనార్దన్, వినాయక్, త్రిమూర్తిరెడ్డి పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు

గుడుపల్లె: నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారు ఆయా ఆర్బీకేలలో జరిగే గ్రీవెన్స్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి నాగరాజు అన్నారు. రైతు భరోసా, పీఎం కిసాన్ లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు పట్టాదారు పాసుపుస్తకానికి వీఆర్వో వద్ద ఆధార్, ఫోన్‌నంబర్ లింక్ చేసుకోవాలని తెలిపారు. బ్యాంకు పాసుపుస్తకం, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, జెరాక్సులతో ఆయా ఆర్బీకేల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రజాసేవకే జీవితం అంకితం

- మీ అభిమానాన్ని ఎన్నటికీ మరువను
- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ
- ఘనంగా జన్మదిన వేడుకలు

పలమనేరు: నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని ఎన్నటికీ మరువనని.. సామాన్యుడిని అసెంబ్లీకి పంపిన ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడానికే తన జీవితం అంకితమని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. ఎమ్మెల్యే 37వ జన్మదినాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు బుధవారం పట్టణంలోని ఏటీఎం సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించాయి. టవర్‌క్లాక్ వద్ద పట్టణ కన్వీనర్ జాఫర్, మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, మండీసుధా, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గజమాలతో ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి నాయకులకు తినిపించారు. అనంతరం అన్నదానం చేశారు. పట్టణంలోని 19వ వార్డులో పార్టీ నేత రాజేష్ ముస్లింలకు రంజాన్ కానుకను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓ సామాన్యమైన వ్యక్తిని ఆదరించి మాజీ మంత్రి అమరనాథరెడ్డిపై అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానన్నారు. పేదల కష్టాలు తెలిసిన తాను వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మాకమాల్, కిరణ్‌కుమార్, ఎస్ఎంటీ ఇస్మాయిల్, రూరల్ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, రాష్ట్ర కార్యదర్శులు రంగన్న, మురళీకృష్ణ, ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక, ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, నాయకులు రహీంఖాన్, కోదండరామయ్య, శ్యామ్, నాగరాజు, మూర్తి, ముజ్జు తది



పలమనేరు: ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

తరులతో పాటు అధికారులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గంగవరం: స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీపీ వెంకటరమణ, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి పాల్గొన్నారు.

వి.కోట: స్థానిక వైఎస్సార్ సర్కిల్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. బాణసంచా పేలుళ్లు, బ్యాండు బాజాల నడుమ ర్యాలీ సాగింది. ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అంబేడ్కర్ సర్కిల్ వద్ద క్రేన్ సాయంతో గజమాలతో సత్కరించారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీపీ యువరాజు, వైఎస్ ఎంపీపీలు డాక్టర్ తమీమ్, లక్ష్మణ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, సర్పంచ్ పీఎస్ లక్ష్మీ, బాలగురునాథ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బైరెడ్డిపల్లె: డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచ్‌లు వెంకటేష్, బాలక్రిష్ణగౌడు, రమణారెడ్డి, చంద్రమౌళి, దేవేంద్రరెడ్డి, ఎంపీటీసీలు రవీంద్రమ్మ, నాగరాజు, సురేష్, వినాయకం, నాయకులు దయానందగౌడు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగల్ విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, నాయకులు బాగా రెడ్డి, తమ్మిరెడ్డి, సుహేబ్, మాకయ్య, హరినాథ్, ఏఎంసీ డైరెక్టర్లు శ్రీనివాసులు, సురేష్ పాల్గొన్నారు.



గంగవరం: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే



వి.కోట: ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

జగనన్న విద్యాకానుక పంపిణీకి ఏర్పాట్లు

పలమనేరు: నాడు–నేడు మనబడిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు జగనన్న విద్యాకానుక జిల్లా పరిశీలకుడు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ అధికారి గుణశేఖర్ తెలిపారు. పలమనేరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాకానుకలను భద్రపరిచే గదులను బుధవారం ఎంఈఓ లీలారాణితో కలిసి పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి అవసరమైన



పలమనేరు పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

ఏర్పాట్లలో భాగంగా ఈ తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా లక్ష్మీనారాయణుని ఊంజల్‌సేవ

శాంతిపురం: కెనమాకులపల్లిలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఊంజల్ సేవను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీలక్ష్మీనారాయణ స్వామి, శ్రీదేవి, భూదేవిల ఉత్సవమూర్తులకు వైఖానస ఆగమోక్తంగా ఉంజల్ సేవను జరిపించారు. రాత్రి స్వామివారి దోపోత్సవం నిర్వహించారు. ఆలయంలో జరిగిన ఈ సేవల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గురువారం వసంతోత్సవం, శయనోత్సవం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.



ఊంజల్ సేవలో స్వామి, అమ్మవారు

పేదల వైద్యం కోసమే ఫ్యామిలీ డాక్టర్



వాహనాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

రామకుప్పం: గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా 104 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోగి వద్దకే వైద్యులు వెళ్లడం దేశంలో ఇదే మొదటగా పేర్కొన్నారు. 104 ప్రారంభంలో ననియాల ప్రాంతం ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉటుందని చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు అల్తాఫ్ హుస్సేన్, మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

సదుం: బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప అన్నారు. మండలంలోని తాటిగుంటపాలెం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి బుధవారం ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. విద్యార్థులను ఆశీర్వదించారు. రిటైర్డ్ టీచర్ తిమ్మయ్యను సన్మానించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు గిరిధర్‌రెడ్డి, దేవేంద్రరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.



వార్షికోత్సవంలో పాల్గొన్న జెడ్పీటీసీ, ఎంపీపీ

వలసల నివారణకే ఉపాధి పనులు



గ్రామసభలో మాట్లాడుతున్న పీడీ గంగాభవానీ

రొంపిచెర్ల: గ్రామాల్లో వలసలను నివారించడానికే ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నట్లు పీడీ గంగాభవాని అన్నారు. రొంపిచెర్ల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక గ్రామసభను నిర్వహించారు. కూలీలకు అనువైన చోట పనులు కల్పించేలా చూస్తామని తెలిపారు. చేసిన పనులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ..2021–22 సంవత్సరానికి 1647 పనులకు రూ.15.97 కోట్లు, 2022–23 సంవత్సరానికి 1710 పనులకు రూ.24.54 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. దీనిపై సామాజిక తనిఖీ చేసి రూ.2,011 రికవరీ చేశామని అధికారులు తెలిపారు. పింఛన్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరగలేదని డీఆర్‌పీలు తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, డీపీఎం భాగ్యలక్ష్మి, అబుడ్స్‌మేన్ పద్మజా, ఏపీడీ శ్రీనివాసులు, ఏపీఓ బాల మురళి, ఎంపీటీసీలు రమణమ్మ, లక్ష్మీ, విజయశేఖర్, సర్పంచ్‌లు హేమలత, జీవలత తదితదలు పాల్గొన్నారు.

పుష్పపల్లకిపై రాళ్లగంగమాంబ విహారం

గుడుపల్లె: మండలంలోని ఒంటిపల్లెలో ప్రసన్న శ్రీరాళ్లగంగమాంబ అమ్మవారి పుష్ప పల్లకి సేవ బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయం ఆవరణలో రంగు రంగుల పుష్పాలతో పల్లకిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని పట్టువస్త్రాలతో ముస్తాబు చేసి ప్రత్యేక అలంకరణం చేశారు. ఉత్సవ విగ్రహాలను పుష్పపల్లకిపై కొలువు దీర్చారు. మంగళవాయిద్యాల నడుమ ఆలయం చట్టు ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల వినోదం కోసం ఆలయం ఆవరణలో తమిళనాడు నయ్యాండి డ్యాన్సులు ఏర్పాటు చేశారు. గురువారం పచ్చిగెరిగె అగ్నిగుండం, సింహవాహన సేవ, రాత్రి కేరళ వాయిద్యాలు, మా డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

నోటీస్ బోర్డులో అర్హుల జాబితా తప్పనిసరి

రొంపిచెర్ల: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అర్హుల జాబితాను గ్రామ సచివాలయాల నోటీస్ బోర్డులో తప్పనిసరిగా ఉంచాలని డ్వామా పీడీ గంగాభవాని అన్నారు. బుధవారం బొమ్మయ్యగారిపల్లె సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. అర్హులందరికీ పథకాలు అందించే బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ రాజేంద్ర, ఏపీడీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు హరి



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న పీడీ

బాబు, సుధాకర్ ఉన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

కాణిపాకం(యాదమరి) : కాణిపాక శ్రీ వరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో నిర్వహిస్తు నిత్యాన్నదానం కార్యక్రమానికి బుధవారం గుంటూరు జిల్లా తాడేపల్లెకు చెందిన సుబ్బారెడ్డి రూ.లక్ష విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు వారికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అధికారులకు విరాళమిస్తున్న గుంటూరు జిల్లా వాసులు